ఎల్వోసీలు అందజేత..



కొడంగల్, ఫిబ్రవరి 5: హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దౌల్తాబాద్ మండలంఅంతారం గ్రామానికి చెందిన రేవతికి రూ. 2లక్షల 75వేలు, కోస్గి పట్టణానికి చెందిన లింగప్పకు రూ. 3లక్షల ఎల్‌వోసీ పత్రాలను సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఎల్‌వోసీ పత్రాలను అందజేశారు.

ఉపాధిహామీపై అవగాహన

కొడంగల్, ఫిబ్రవరి 5: పెద్దనందిగామలో సోమవారం ఉపాధి కూలీలు ర్యాలీ నిర్వహించి వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఉపాధి హక్కుల గురించి సిబ్బంది కూలీలకు అవ గాహన కల్పించారు. అదేవిధంగా ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ యాదయ్య, డీఆర్‌పీ ప్రదీప్‌కుమార్, ఎస్‌టీసీ శ్రీధర్, ఎస్‌టీఎం అంజద్, అశోక్ పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి నివారణపై ప్రతిజ్ఞ

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 5 : కుష్ఠు వ్యాధి నిర్మూలనలో భాగంగా సోమవారం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. వ్యాధి నిర్మూలనకు సహకరించాలని, శరీరంపై మచ్చలు ఉన్న వారి సమాచారాన్ని వైద్య సిబ్బందికి తెలియజేస్తామని, వ్యాధిపై అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీపీఎం ఈశ్వరయ్య, సీహెచ్‌వో శివరాజ్, జీహెచ్ ఎం హరిలాల్, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి పరామర్శ

రైతు హరిశ్చంద్ర కుటుంబసభ్యులకు రూ.10వేలు అందజేస్తున్న జస్టిస్ చంద్రకుమార్

పరిగి, ఫిబ్రవరి 5 :ఇటీవల అప్పులబాధతో ఆత్మహత్యకు పాల్పడిన పరిగి మండలం నజీరా బాద్‌తండాకు చెందిన రైతు ముడావత్ హరిశ్చంద్ర కుటుంబసభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రకుమార్ పేర్కొన్నారు. సోమవారం రైతు కుటుంబాన్ని పరామర్శించి తెలంగాణ రైతు సంక్షేమ సమితి తరపున రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబానికి ఆర్థిక సాయాన్ని రూ.10లక్షలకు పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగం లేదంటే రెండు ఎకరాల భూమి ఇవ్వాలని పేర్కొన్నారు. ఏ ఒక్క రైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంక్షేమ సమితి అధ్యక్షుడు ఓర్సు ఇంద్రసేన, నాయకులు నర్సింహ, లింగ్యా నాయక్, మెడిభావి ప్రభు పాల్గొన్నారు.

కేవైసీ అప్‌డేట్ చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ అసిస్టెంట్ శీనయ్య

కులకచర్ల, ఫిబ్రవరి 5 : డీలర్లు ఈ నెల 29 వరకు కేవైసీ అప్‌డేట్ చేసుకోవాలని సీనియర్ అసిస్టెంట్ శీనయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న రేషన్ కార్డుల లబ్ధిదారులకు చివరి తేదీగా ఉందని తప్పని సరిగా 29 వరకు గ్రామాల్లో వంద శాతం కేవైసీ చేయించాలని సూచించారు. ఈ విషయంలో డీలర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.

బాల్క సుమన్‌పై ఫిర్యాదు

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, ఫిబ్రవరి 5: సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాల్కసుమన్‌పై కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చర్యలు

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి
- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

తిర్మలాపూర్‌లో పీఏసీఎస్ రైస్‌మిల్‌లో ట్రయల్‌రన్‌ను ప్రారంభిస్తున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

కులకచర్ల, ఫిబ్రవరి 5: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. డీసీసీబీ చైర్మన్‌గా ఉన్న ఆయన తాండూరు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో డీసీసీబీ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. పదవికి రాజీనామా చేసిన తరువాత మొదటి సారిగా కులకచర్ల మండలానికి వచ్చిన ఆయనను మండల నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, పీఏసీఎస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం పీఏసీఎస్ ఆధ్వర్యంలో తిర్మలాపూర్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన రైస్‌మిల్, గోదాంను పరిశీలించి రైస్‌మిల్‌కు ట్రయల్‌రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన గోదాం, రైస్‌మిల్ గ్రామీణ ప్రాంత ప్రజలకు చాలా ఉపయోగ పడుతుందన్నారు. ధాన్యాన్ని నిల్వ చేయడానికి, రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేయడానికి ఈ పద్ధతి చాలా ఉపయోగపడుతుందని వివరించారు.రూ. మూడు కోట్లతో నిర్మించే రైస్‌మిల్లు, గోదాం కేవలం రూ. కోటీ యాభై లక్షలతో పూర్తి చేయించినట్లు వెల్లడించారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో బక్కారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, కులకచర్ల మండల నాయకులు బచ్చిరెడ్డి, మొగులయ్య, రాంచెంద్రయ్య, శివకుమార్‌గౌడ్, నర్సింహ లు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు లక్ష్మారెడ్డి ఈ నెల 26న తాను పనిచేస్తున్న పాఠశాలలో జెండా కార్యక్రమానికి హాజరయ్యేందుకు మోటర్ సైకిల్ పైన వెళుతున్న ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో సోమవారం దశదిన కర్మకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి హాజరై లక్ష్మారెడ్డికి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రూ.16కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్

- 50 పడకలతో నూతన దవాఖాన నిర్మాణం
- భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

వికారాబాద్, ఫిబ్రవరి 5 : కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.16కోట్ల నిధులతో క్రిటికల్ కేర్ బ్లాక్ దవాఖాన ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తెలిపారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీ సమీపంలో వంద పడకల దవాఖానను అనుసంధానిస్తూ 50 పడకలతో నూతనంగా నిర్మించనున్న క్రిటికల్ కేర్ బ్లాక్ దవాఖానకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు నూతన క్రిటికల్ కేర్ బ్లాక్ దవాఖానకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. ఈ దవాఖాన ఏర్పాటుతో. వివిధ రకాల చికిత్సలకు హైదరాబాద్ తదితర పట్టణాలకుకు వెళ్లకుండా ఇక్కడే చికిత్సచేయించుకోవచ్చన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్జ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్ , మాజీ పీఏసీఎస్ చైర్మన్ కిషన్ నాయక్, మాజీ జడ్పీటీసీ ముక్తాహార్ షరీఫ్, కౌన్సిలర్లు మురళి, వేణుగోపాల్ రెడ్డి, కొండేటి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, మాలే లక్ష్మణ్, మోముల రాజ్ కుమార్, హసిబ్, యాదగిరి, అడ్వకేట్ శంకర్, ఫరూక్, సాయి కృష్ణ, మల్లికార్జున్ గౌడ్, చందు, దవాఖాన సూపరింటెంటెంట్ రామచంద్రయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో జీవరాజ్ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం కౌన్సిలర్లతో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

మెథడిస్ట్ సెంటర్ చర్చ్ నూతన కమిటీ ఎన్నిక

వికారాబాద్ ఫిబ్రవరి 5 : వికారాబాద్ మెథడిస్ట్ సెంటర్ చర్చ్ నియోజకవర్గం, వికారాబాద్ టౌన్ నూతన కమిటీని సోమవారం జిల్లా కేంద్రంలోని మెథడిస్ట్ చర్చిలో ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్య క్షుడిగా ఎస్ పవన్ జాన్, ఉపాధ్యక్షులుగా , జాన్ విక్టర్, ఇ. ఎలి యాజ ర్, ఏసుదాస్లు, జాయిట్ సెక్రెటరీగా సీహెచ్. ఓనేసీమస్,ట్రజరర్ కృపానంద్ రావు, సభ్యులు ఆర్ రాజు, భాస్కర్, విజయ్ కుమార్, దేవదాసు ఎన్నికయ్యారు. వీరిని ఆయా చర్చిల పాస్టర్లు ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిటీ నివేదిక మైనా ర్టీ కార్పోరేషన్‌కు, జిల్లా కలెక్టర్‌లకు పంపనున్నట్లు తెలిపారు.



నూతనంగా ఎన్నికైన సెంటర్ సెర్చ్ నియోజకవర్గం, టౌన్ కమిటీ సభ్యులు

మర్పల్లి, ఫిబ్రవరి 5: మండలంలోని కోటమర్పల్లి గ్రామపంచాయతీ పాలకర్గం పదవీ కాలం పూర్తైన సందర్భంగా సోమవారం సన్మానం కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ విజయలక్ష్మీ రాచయ్య మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ జరుగని గ్రామ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిందన్నారు. పదవీ విరమణ సర్పంచ్‌కే కాని ప్రజా సేవకు కాదని, పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యలో ఉంటూ సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ రఘుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి రాచయ్య, ఏఈవో నీరజ, పంచాయతీ కార్యదర్శి స్వప్న, మాజీ వార్డు సభ్యులు జైహింద్‌రెడ్డి, వాసు, రమేశ్ గౌడ్, శ్రీశైలం గౌడ్, నర్సింహులు, కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు..

రేపు సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 5: రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 7వ తేదీన 6 నుంచి 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు రంగారెడ్డి జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం కార్యదర్శి ఈ.గోపి తెలిపారు. పోటీల్లో పాల్గొనాలనే ఆసక్తి ఉన్న వారు ఈనెల 7న ఉదయం 8 గంటల లోపు పుట్టిన తేదీ దృవపత్రాలతో హాజరు కావాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకుని చిన్నారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. మరిన్ని వివరాలకు రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ కోచ్ తిప్పాన సాయిరెడ్డి సెల్ నం. 97038 38987 లో సంప్రదించాలని కోరారు.

బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం వాయిదా

బడంగ్‌పేట, ఫిబ్రవరి 5: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ ఎస్‌వైఆర్ గార్డెన్‌లో ఈనెల 6న మంగళవారం ఉదయం 10.30గంటలకు నిర్వహించి తలపెట్టిన మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తదుపరి సమావేశం ఎప్పుడు అనేది తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

కందుకూరు, ఫిబ్రవరి 5 : కేంద్ర ప్ర భుత్వం వ్యవహరిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలకు నిరసనగా 16న నిర్వహించే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం ఆర్డీవో సూరజ్ కుమార్‌తో పాటు విద్యాధికారి మనోహర్‌కు వినతిపత్రాలను సమర్పించారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ పేదల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు.

పీఏసీఎస్ డైరెక్టర్‌గా కనకం మొగులయ్య



కులకచర్ల పీఏసీఎస్ పాలక వర్గంతో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

కులకచర్ల, ఫిబ్రవరి 5 : తిర్మలాపూర్ పీఏసీఎస్ డైరెక్టర్‌గా గ్రామానికి చెందిన కనకం మొగులయ్యను పాలకవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. సోమవారం కులకచర్ల పీఏసీఎస్ కార్యాలయంలో పాలకవర్గం సభ్యులు సమావేశాన్ని నిర్వహించి పీఏసీఎస్ చైర్మన్ రాజీనామాతో ఖాళీ అయిన డైరెక్టర్ స్థానాన్ని భర్తీ చేసేందుకు గ్రామానికి చెందిన మొగులయ్యను డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్‌గా ఎన్నికైన కనకం మొగులయ్యను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో బక్కారెడ్డి, డైరెక్టర్లు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు

క్రీడల్లో రాణిస్తే సమాజంలో గుర్తింపు

కందుకూరు, ఫిబ్రవరి 5 : క్రీడల్లో రాణించిన వారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో నవతర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ సిజన్-4 ఫైనల్‌లో విజయం సాధించిన విన్నర్ తాళ్ల కార్తీక్ టీంకు అర్జున అవార్డు గ్రహీత వెదిరె రవీకాంత్‌రెడ్డి రూ.25వేలు, రన్నర్ జట్టు అజీజ్ టీంకు రూ.12,500ను శివప్రసాద్‌చారి అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మ హేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, క్రీడాకారులు పాల్గొన్నారు.బాచుపల్లి లో జైత్వారం ఎంపీటీసీ సురేశ్ ఆ ధ్వర్యంలో నిర్వహించిన బీపీఎల్ సీజన్-6 ఫైనల్ విజేతకు ఎగివరిశెట్టి రాజు రూ.10వే లు, రన్నర్ జట్టుకు రూ.6వేలు కృష్ణ అందజేశారు. ఎగిరిశెట్టి నరేశ్, చల్లపల్లి కృష్ణ, యాలాల రాఘవేందర్ పాల్గొన్నారు.

మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ 15 డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్

దశలవారీగా అభివృద్ధి పనులు

మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్

బడంగ్‌పేట, ఫిబ్రవరి 5: దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్ తెలిపారు. సోమవారం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్‌లో రూ.10లక్షల నిధులతో డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. శంకుస్థాపన చేసిన పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. పనులు జరుగుతున్న సమయంలో క్రమం తప్పకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అన్ని డివిజన్లలో పెండింగ్ పనులతో పాటు అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సహకారంతో చెరువుల సుందరీకరణ, రోడ్ల విస్తరణ, తాగునీటి పైపులైన్ పనులు, పార్కుల అభివృద్ధి, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఉన్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి మెమోరాండం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, ఫిబ్రవరి 5: రాజకీయాలకతీతంగా పరిగి అభివృద్ధికి కృషి చేస్తానని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలోఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పరిగి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. పట్టణం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని, రాజకీయాలకతీతంగా అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన సూచించారు. ప్రాధాన్యతా క్రమంలో నిధులు వెచ్చించి అభివృద్ధి చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరిగికి రూ.25కోట్లు మంజూరు చేయించాలని మున్సిపల్ చైర్మన్ అశోక్ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసన్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న కడా ప్రత్యేకాధికారి, ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్

కొడంగల్, ఫిబ్రవరి 5: మండల పరిధిలోని ఆయా గ్రామాలకు సంబంధించిన 126 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను 'కడా'ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, కౌన్సిలర్ రమేశ్,పీఏసీఎస్ అధ్యక్షుడు కటకం శివకుమార్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు కృష్ణంరాజు, రాములు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని వినతి

కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్‌నాయక్, ఏఎన్ఎంలు

కులకచర్ల, ఫిబ్రవరి 5: గిరిజన సంక్షేమ శాఖలో పనిచేసే ఏఎన్ఎంలకు వేతనాలు పెంచాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో ఏఎన్ఎంలుగా పనిచేస్తున్నవారికి వేతనాలు పెంచే విధంగా చూడాలన్నారు. ఆరు నెలల నుంచి ఏఎన్ఎంలకు వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ సమస్యలు పరి ష్కరించాలని కోరడంతో కమిషనర్ జీతాలు చెల్లించే విదంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు శివరాంనాయక్, ఏఎన్ఎంలు చిన్నమ్మ, స్వప్న, లక్ష్మి, సతిబాయి, సబిత, శారద, చామంతి, సంతోష, సంధ్య, కళ్యాణి, అనిత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

తాండూరు రూరల్, ఫిబ్రవరి 5: విద్యుత్‌షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కరణ్‌కోట పోలీసు స్టేషన్‌లో సోమవారం జరిగింది. ఎస్సై మధుసూధన్‌రెడ్డి కథనం ప్రకారం తాండూరు మండలం, ఉద్దండాపూర్ గ్రామానికి చెందిన గువ్వల రాములు (57) సోమవారం ఉదయం 8 గంటలకు పొలంలోని పంటను పరిశీలిస్తున్నాడు. పక్కనే ఉన్న పొలం చుట్టూ విద్యుత్ వైర్ (కంచె) పెట్టారు. దీన్ని గమనించకుండా పొలాన్ని పరిశీలిస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పక్కా పొలాన్ని రాంశెట్టి అనే వ్యకి కౌలుకు తీసుకొని పంట సాగుచేస్తున్నాడు. అనుమతులు లేకుండా కంచె ఏర్పాటు చేసి, విద్యుత్‌వైర్ కనెక్షన్ ఇవ్వడం వల్ల గువ్వల రాములు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

దోమ, ఫిబ్రవరి5: బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన దోమ మండల పరిధిలోని కొండయపల్లిలో జరిగింది. ఎస్ఐ రవిగౌడ్ కథనం ప్రకారం కొండయపల్లి గ్రామానికి చెందిన ఉడు ము వెంకటయ్య(27) మద్యం మత్తులో నడుచుకుంటూ గట్టుపై నుండి వెళుతుండగా కాలుజారి బురదలో పడిపోగా బురదను కడుక్కోవడానికి బావిలో దిగగా కాలుజారి బావిలో పడి మృతి చెందాడని తెలిపారు. వెంకటయ్య మృతిపై ఎలాంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మోటర్ సైకిల్ వేలం

మర్పల్లి, ఫిబ్రవరి 5: టీవీఎస్ జూపిటర్ (మోటర్ సైకిల్) టీఎస్09బీఏ టీఆర్ 60 59 నంబరు గల బైకును మంగళవారం ఉదయం 11 గంటలకు మోమోమిన్‌పేట్ లోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద బహిరంగా వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ సహ దేవుడు సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఆసక్తి గలవారు ప్రోహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962